TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-84 | పేజీలు:-4 | సోమవారం 02-03-2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## మార్చి 3న చంద్రగ్రహణం




- భక్తులకు టీటీడీ అలర్ట్
- మార్చి 1, 2 తేదీల్లో స్లాట్ సర్వదర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నామన్న టీటీడీ
- వీఐపీ బ్రేక్, ఆర్జిత సేవలు సహా అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు చేస్తున్నట్లు వెల్లడి
- మార్చి 3న రాత్రి 8:30 నుంచి తిరిగి దర్శనాలు ప్రారంభమవుతాయన్న టీటీడీ

తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక సమాచారం అందించింది. మార్చి 3వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం

# మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు

- తెలుగువారికి సీఎం రేవంత్ రెడ్డి సూచన
- గల్ఫ్ దేశాల్లోని తెలుగువారు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ సూచన
- ఎంబసీల మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు పాటించాలని పిలుపు

బహ్రెయిన్‌లోని తెలుగువారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఏపీ స్పీకర్ అయ్యన్న

- అవసరమైతే కేంద్రంతో మాట్లాడి క్షేమంగా రప్పిస్తామని హామీ




గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధ మేఘాలు అలుముకుంటున్న వేళ.. ప్రజల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. ఇరాన్‌తో పాటు ఇతర గల్ఫ్ దేశాల్లోని పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అక్కడి తెలుగువారు భారత రాయబార

## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

- ఢిల్లీకి రాగానే అత్యవసరంగా సమావేశం కానున్న ప్రధాని మోదీ
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సీసీఎస్ భేటీ
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి వార్తలతో పెరిగిన ఆందోళన
- గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ప్రధానంగా చర్చ
- రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక మంత్రులతో కీలక సమీక్ష



రెండు రోజుల రాష్ట్రాల పర్యటన ముగించుకుని ఢిల్లీకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం రాత్రి అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో.. దేశ - మిగతా 2 లో

## అమెరికా, ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకార దాడులు



- మీకోసం నరక ద్వారాలు తెరిచి ఉంచుతున్నాం
- అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం
- ప్రతీకారంగా గంటల వ్యవధిలోనే విరుచుకుపడ్డ ఇరాన్ సైన్యం
- కువైట్, దుబాయ్‌లోని అమెరికా బేస్‌లే లక్ష్యంగా క్షిపణి దాడులు
- దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సహా పలు కీలక ప్రాంతాల్లో పేలుళ్లు
- యుద్ధం విస్తరించే ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన

మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు దట్టంగా అలుముకున్నాయి. - మిగతా 2 లో

## ప్రపంచవ్యాప్తంగా 700కు పైగా విమాన సర్వీసులు రద్దు

- పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు... ఇండిగో 350 సర్వీసులు రద్దు
- అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ ఉద్రిక్తతలతో గగనతల మూసివేత
- గల్ఫ్ రూట్లలో ఆంక్షలు.. మూడు రోజుల్లో 350కి పైగా ఇండిగో విమానాలు రద్దు
- ఆసియా, యూరప్, అమెరికా మధ్య నడిచే విమానాలపై తీవ్ర ప్రభావం
- చుట్టు తిరుగుడు ప్రయాణాలతో విమానయాన సంస్థలపై ఆర్థిక భారం



పశ్చిమ ఆసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు అంతర్జాతీయ విమానయాన రంగాన్ని కుదిపేస్తున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న సైనిక ఘర్షణల కారణంగా పశ్చిమ ఆసియా గగనతలాన్ని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా విమాన రాకపోకలు స్తంభించాయి. ఆదివారం నాటికి భద్రతా కారణాల - మిగతా 2 లో

## అమరావతి సమీపంలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ

- సీజేఐ చేతులమీదుగా శంకుస్థాపన
- ఒకేసారి 120 మంది జడ్జిలకు శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు
- రూ.165 కోట్ల వ్యయంతో 4.83 ఎకరాల్లో భారీ నిర్మాణం
- ఆధునిక హంగులతో అకాడమీలో నాలుగు ప్రత్యేక బ్లాకులు
- కార్యక్రమంలో పాల్గొన్న సీజేఐ సూర్యకాంత్, సీఎం చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ న్యాయ వ్యవస్థ చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా ఆదివారం అమరావతి సమీపంలోని పిచ్చుకలపాలెం వద్ద ఏపీ జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన జరిగింది. రాష్ట్రంలో న్యాయమూర్తులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ అందించే లక్ష్యంతో, సుమారు రూ.165 కోట్ల భారీ వ్యయంతో ఈ అకాడమీని నిర్మిస్తున్నారు. మొత్తం 4.83 ఎకరాల విస్తీర్ణంలో, 2.05 లక్షల చదరపు అడుగుల నిర్మాణ వైశాల్యంతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. అమరావతిలోని ఏపీ హైకోర్టుకు కేవలం 5.7 కిలోమీటర్ల దూరంలో, 50 మీటర్ల వెడల్పు కలిగిన రహదారి పక్కన ఈ అకాడమీని ఏర్పాటు చేస్తుండటంతో దీనికి అద్భుతమైన కనెక్టివిటీ ఉండనుంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఒకేసారి 120 మంది ట్రైనీ - మిగతా 2 లో

## ఎంత ఘోరం.. ఎంత విషాదం.. వేట్లపాలెంలో అసలేం జరిగింది..?



- దారుణం వెనుక నిర్లక్ష్యం ఎవరిది?
- ముప్పై... నలభై... నలభై ఐదు... యాభై.. యాభై ఐదు... ఇవి నెంబర్లు కాదు.
- మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం

వెలుగుపూల కెమికల్ పగడ.. చీకటి చేసేసింది. పచ్చని గోదావరి తీరాన్ని మరో శివకాశిలా మరుభూమిగా మార్చేసింది. ఎంత ఘోరం..ఎంత విషాదం..? ఈ దారుణం వెనుక నిర్లక్ష్యం ఎవరిది? ముప్పై... నలభై... నలభై ఐదు... యాభై.. యాభై ఐదు... ఇవి నెంబర్లు కాదు. అన్ని అడుగుల దూరం మృతదేహాలు - మిగతా 2 లో

## దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

సీఎం చంద్రబాబు



- విజయవాడలో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరైన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- జస్టిస్ సిటీలో అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తామన్న సీఎం
- న్యాయ వ్యవస్థకు అవసరమైన భూములు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన
- అమరావతిని బ్లూ గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడి

అమరావతిలో నిర్మిస్తున్న జస్టిస్ సిటీని దేశంలోనే అత్యుత్తమ మోడల్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. - మిగతా 2 లో

## ఒక్క దెబ్బకు 48 మందిని లేపేశాం

- అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి
- ఒకేసారి 48 మంది ఇరాన్ అగ్రనేతలను అంతం చేశామన్న ట్రంప్
- ఇజ్రాయెల్ సహా గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణి దాడుల పరంపర
- భారత్ నుంచి వెళ్లే 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు రద్దు




“ఒక్క దెబ్బకు 48 మంది ఇరాన్ అగ్రనేతలను లేపేశాం.. ఇది మాకు అద్భుత విజయం” అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటన చేశారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి.

## ‘అబ్రహాం లింకన్’పై ఇరాన్ దాడి

- అంతా వట్టిదేనన్న అమెరికా సెంట్రల్ కమాండ్
- యూఎస్ఎస్ అబ్రహాం లింకన్‌పై దాడి చేశామన్న ఇరాన్
- ఇరాన్ ప్రకటనను ఖండించిన అమెరికా సెంట్రల్ కమాండ్
- క్షిపణులు నౌక దరిదాపుల్లోకి కూడా రాలేదని స్పష్టీకరణ
- మా ఆపరేషన్స్ యథాతథంగా కొనసాగుతున్నాయని వెల్లడి



ఇరాన్ అగ్రనేత ఖమేనీ మరణానంతరం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ప్రతీకార చర్యల్లో భాగంగా అమెరికాకు చెందిన భారీ విమాన వాహక నౌక ‘యూఎస్ఎస్ అబ్రహాం లింకన్’పై దాడి చేశామంటూ ఇరాన్ చేసిన ప్రకటనను అమెరికా సైన్యం తీవ్రంగా ఖండించింది. - మిగతా 2 లో

# ఒక్క దెబ్బకు 48 మందిని లేపేశాం

-మొదటిపేజీ తరువాయి మార్చి 1 నాటికి పరిస్థితి చేజారిపోయి, పూర్తిస్థాయి యుద్ధ వాతావరణం నెలకొంది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ఇరాన్ గుండెల్లో గుబులు రేపింది. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడం ఇరాన్ చరిత్రలోనే అతిపెద్ద విషాదంగా మారింది. టెహ్రాన్ నడిబొడ్డున అమెరికా, ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడ్డాయి. దాదాపు 1,200కు పైగా బాంబులు, ఆయుధ సామగ్రితో ఇరాన్‌పై దాడి చేశాయి. ఈ విధ్వంసంలో ఇరాన్ అగ్రనాయకత్వం కుప్పకూలింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఈ దాడి తీవ్రతను కళ్లకు కడుతున్నాయి. ఇరాన్ ఒకవేళ ప్రతీకారానికి దిగితే, ఇంతకంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ఇది తమ ఉనికి కోసం జరుగుతున్న యుద్ధమని, దాడులను మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. అయితే, తమ నాయకుడి మరణంతో రగిలిపోతున్న ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్‌లోని బీట్ షెమెష్‌పై బాలిస్టిక్ మిస్సైల్స్‌తో దాడి చేయడంతో 8 మంది మరణించారు. అటు గల్ఫ్ జలాల్లోని ఇంధన ట్యాంకర్లే లక్ష్యంగా ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో ఓ ట్యాంకర్ పూర్తిగా మునిగిపోగా, మరొకటి ధ్వంసమైంది. ఈ ఘటనలో భారతీయులు కూడా గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. దుబాయ్, అబుదాబి, దోహా వంటి ప్రధాన నగరాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు, ఇరాన్ తన క్షిపణులతో అమెరికా యుద్ధ నౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'పై దాడి చేశామని ప్రకటించుకుంది. అయితే అమెరికా సెంట్రల్ కమాండ్ ఈ వార్తలను ఖండించింది. ఇరాన్ క్షిపణులు తమ దరిదాపుల్లోకి కూడా రాలేదని కొట్టిపారేసింది. ఖమేనీ మరణం తర్వాత ఇరాన్‌లో తాత్కాలిక పాలక మండలి ఏర్పాటైంది. అయతోల్లా అలిరెజా అరాఫీని తాత్కాలిక సుప్రీం లీడర్‌గా నియమించారు. ఈ యుద్ధ ప్రభావం సామాన్యులపైనా తీవ్రంగా పడుతోంది. పాకిస్థాన్‌లోని అమెరికా కాన్సులేట్ వద్ద జరిగిన నిరసనల్లో 9 మంది మరణించారు. యుద్ధం కారణంగా గగనతలం మూసివేయడంతో విమానయాన రంగం కుదేలయ్యింది. భారత్ నుంచి వెళ్లాల్సిన 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు, ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 100కు పైగా సర్వీసులు రద్దయ్యాయి. రష్యా, చైనా ఈ దాడులను ఖండించగా... పరిస్థితి ఇంకా ఏ మలుపు తిరుగుతుందోనని ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.

# అమరావతి సమీపంలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ

మొదటిపేజీ తరువాయి – జడ్జిలకు శిక్షణ ఇచ్చే సామర్థ్యంతో దీనిని తీర్చిదిద్దుతున్నారు. ఈ అకాడమీలో నిర్మించనున్న వివిధ బ్లాక్‌లు, వాటిలో కల్పించనున్న సౌకర్యాల వివరాలు ఇలా ఉన్నాయి: బ్లాక్ ఎ (అడ్మినిస్ట్రేటివ్ అకాడమిక్) ఇది జి+3 అంతస్తులతో ఉంటుంది. ఇందులో 500 మంది కూర్చునే సామర్థ్యం గల ఆడిటోరియం, 120 సీట్ల సెమినార్ హాల్, 70 సీట్ల సామర్థ్యంతో రెండు క్లాస్‌రూమ్‌లు, మూట్ కోర్ట్ హాల్, 60 సీట్ల ఫోరెన్సిక్ ల్యాబ్, 50 సీట్ల కంప్యూటర్ ల్యాబ్, 48 సీట్ల లైబ్రరీ, రీడింగ్ రూమ్, డైరెక్టర్ కార్యాలయాలు, జడ్జెస్ లాంజ్, ఫ్యాకల్టీ రూమ్‌లు, హెల్త్ యూనిట్ వంటి సౌకర్యాలు ఉంటాయి. బ్లాక్ బీ (రెసిడెన్షియల్ & ఎమెనిటీస్): ఇది కూడా జి+3 అంతస్తులతో ఉంటుంది. ఇందులో 108 సీట్ల సాధారణ డైనింగ్ హాల్, 10 సీట్ల వీఐపీ డైనింగ్, పూర్తి స్థాయి వంటగది, జిమ్, బ్యాడ్మింటన్, స్క్వాష్ కోర్టులు, టేబుల్ టెన్నిస్ హాల్, యోగా మరియు మెడిటేషన్ కోసం మల్టీపర్పస్ హాల్‌ను ఏర్పాటు చేయనున్నారు. బ్లాక్ డీ2 (హాస్టల్ సౌకర్యం): ఇది జి+8 అంతస్తుల ఎత్తైన భవనం. జ్యుడీషియల్ అధికారులు, ట్రైనీల వసతి కోసం దీనిని కేటాయించారు. ఒక్కో అంతస్తులో 98 సీట్ల యూనిట్, సూట్ రూమ్‌లు, లాంజ్‌లు, ప్యాంట్రీలు ఉంటాయి. బ్లాక్ డీ3 (సిబ్బంది వసతి & ఇతరాలు): ఇది జి+1 భవనం. ఇందులో స్విమ్మింగ్ పూల్, సిబ్బంది క్వార్టర్స్, పార్కింగ్ సదుపాయం ఉంటుంది. అదనంగా బేస్‌మెంట్ పార్కింగ్, టూ-వీలర్ పార్కింగ్, సైక్లింగ్, వాకింగ్ ట్రాక్‌లు, డ్రైవర్ల కోసం డార్మిటరీ కూడా ఉంటాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జె.కె. మహేశ్వరి, జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టి, జస్టిస్ జోయా మల్యా బాగ్చీ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్యామల రావు, గుంటూరు కలెక్టర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యుడీషియల్ అకాడమీ మరియు అమరావతి అభివృద్ధి పనులపై ప్రత్యేక ఆడియో-వీడియో డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ అకాడమీ పూర్తయితే రాష్ట్రంలో న్యాయ శిక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అధికారులు తెలిపారు. సీఎం చంద్రబాబును కలిసిన నూతన సీఎస్ సాయి ప్రసాద్ నూతన సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన సాయి ప్రసాద్ సీఎం చంద్రబాబుతో క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ కొత్త సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి సీఎంను కలిసిన ఎక్స్ ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఉండవల్లిలో ముఖ్యమంత్రితో సమావేశమైన ఉన్నతాధికారులు ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా (సీఎస్) బాధ్యతలు స్వీకరించిన సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర పరిపాలనా యంత్రాంగానికి అధిపతిగా బాధ్యతలు స్వీకరించినందుకు ఆయనను అభినందించారు. వీరిద్దరి మధ్య కాసేపు భేటీ జరిగింది. మరోవైపు, ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక బాధ్యతలు చేపట్టిన మరో అధికారి కూడా చంద్రబాబును కలిశారు. సీఎంకు ఎక్స్ ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమితులైన విజయానంద్ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# అమెరికా, ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకార దాడులు

మొదటిపేజీ తరువాయి – ఇరాన్ అణు చర్చలు విఫలమైన నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడిగా నిర్వహించిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించడం తెలిసిందే. టెహ్రాన్‌తో పాటు పలు నగరాలపై జరిగిన ఈ భీకర వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇరాన్ గంటల వ్యవధిలోనే తన ప్రతాపాన్ని చూపించింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్-4' పేరుతో ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్ జీసీ) అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలపై విరుచుకుపడింది. శత్రువులకు నరకం అంటే ఎలా ఉంటుందో చూపిస్తామని తీవ్ర హెచ్చరికలు చేసింది.

**అమెరికా బేస్‌లే లక్ష్యంగా..**

ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ ఐదో దశ దాడులను ముమ్మరం చేసింది. కువైట్‌లోని అబ్దుల్లా ముబారక్ ప్రాంతంలో ఉన్న అమెరికన్ నావల్ బేస్‌పై 4 బాలిస్టిక్ క్షిపణులు, 12 డ్రోన్లతో ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనలో బేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తిగా ధ్వంసమైందని, పలువురు అమెరికన్ సైనికులు మరణించారని సమాచారం. అటు హిందూ మహాసముద్రంలోనూ ఇరాన్ అలజడి సృష్టించింది. అమెరికా నౌకలకు ఇంధనం సరఫరా చేస్తున్న కంబాట్ సపోర్ట్ షిప్‌పై 'ఖద్ర 380' క్షిపణులతో దాడి చేసింది. మరోవైపు, దుబాయ్‌లోని జెబెల్ అలీ యాంకరేజ్‌లో అమెరికాకు ఆయుధాలు చేరవేస్తున్న నౌకపై కూడా డ్రోన్ దాడులు జరిగాయి. ఈ దాడుల తీవ్రతకు దుబాయ్ ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. అంతకుముందు పామ్ ఐలాండ్, బుర్జ్ అల్ అరబ్ ప్రాంతాల్లోనూ దాడులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. పర్షియన్ గల్ఫ్ దేశాలతో పాటు ఇరాక్ కుర్దిస్తాన్‌లోని అమెరికా బేస్‌లపై కూడా ఇరాన్ ఎయిర్ ఫోర్స్ బాంబుల వర్షం కురిపించింది.

**శత్రువులకు నరకమే..**

తమ నాయకుడి మరణానికి ప్రతీకారంగా 'చరిత్రలోనే అత్యంత భయంకరమైన అఫెన్సివ్ ఆపరేషన్' చేపడతామని ఐఆర్ జీసీ హెచ్చరించింది. "శత్రువులకు నరక ద్వారాలు తెరిచి ఉంచుతాం.. ఇమామ్ హంతకులకు కచ్చితంగా శిక్ష పడుతుంది" అని టెలిగ్రామ్ వేదికగా ఇరాన్ సైన్యం ప్రకటించింది. అమెరికా మిత్రదేశాలైన యూఏఈ, కతార్‌లలోనూ పేలుళ్ల శబ్దాలు వినిపించడంతో ఆయా దేశాలు ఆందోళన చెందుతున్నాయి. శత్రువులకు సహకరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ పరోక్షంగా హెచ్చరించింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ స్పందించారు. తక్షణమే హింసను ఆపాలని, లేదంటే ప్రపంచ భద్రతకే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. అటు రష్యా, యూరోపియన్ యూనియన్ కూడా ఇరు పక్షాలు సంయమనం పాటించాలని కోరాయి. ఏది ఏమైనా ఖమేనీ మరణం తర్వాత మధ్యప్రాచ్యంలో పరిస్థితులు పూర్తిగా అదుపు తప్పినట్లు కనిపిస్తోంది.

# ఎంత ఘోరం.. ఎంత విషాదం.. వేట్లపాలెంలో అసలేం జరిగింది..?

మొదటిపేజీ తరువాయి – చెల్లాచెదురుగా పడ్డాయంటే పేలుడు తీవ్రత ఎంతో అర్థం చేసుకోవచ్చు. వేట్లపాలెం ఘటన బాధితుల్లో సామాన్యులే ఎక్కువ. రెక్కాడితే గాని బతుకు బండి నడవని అభాగ్యుల జీవితాలను బుగ్గి పాలు చేసింది ఎవరి నిర్లక్ష్యం?.. బతుకు దెరువు కోసం పనికి వెళ్తే బాణా సంచా అమాయకులు సమిథలయ్యారు. తూర్పుగోదావరి జిల్లా వేట్లపాలెంలోని సూర్య శ్రీ ఫైర్ ఫ్యాక్టరీ ఎన్నో కుటుంబాల్లో చీకట్లను నింపింది. ప్రశాంతంగా ఉండే గోదావరి గుండెలపై బాంబుల మోత. ఏం జరిగిందో తెలుసుకునేలోపే సూర్యశ్రీ బాణా సంచా తయారీ కేంద్రంలో కార్మికుల జీవితాలు బుగ్గిపాలయ్యాయి. వేట్లపాలెం ఘటనలో మొత్తం 23 మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సరిగ్గా మధ్యాహ్నం 2.30కు వేట్లపాలెంలో క్రాకర్ ఫ్యాక్టరీ పేలింది.. భారీ శబ్దాలతో చుట్టు పక్కల గ్రామాలు కూడా ఉలిక్కి పడ్డాయి. మధ్యాహ్నం 2.45 నిమిషాలు.. క్రాకర్ ఫ్యాక్టరీ నుంచి కార్మికుల మృతదేహాలు చెల్లాచెదురయ్యాయి. మధ్యాహ్నం 3 గంటలు.. స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం మూడున్నరకు అంబులెన్స్‌లు స్పాట్‌కు వచ్చాయి. గాయపడిపడిన వాళ్లను హాస్పిటల్‌కు తరలించారు. మధ్యాహ్నం 3గంటల 45 నిమిషాలకు సీఎం చంద్రబాబు ప్రమాదంపై అధికారులను ఆరా తీశారు. పేలుడు ఘటనపై మాజీ సీఎం జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాయంత్రం 4.00గంటలకు బాణాసంచా ఖార్ఖానా నుంచి మృతదేహాలను వెలికితీశారు. సాయంత్రం 4గంటల 40 నిమిషాలకు.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో మంత్రి కందుల దుర్గేష్ వేట్లపాలెంలో పేలుడు జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. సాయంత్రం 5గంటలకు చనిపోయిన వారి వివరాలపై క్లారిటీ వచ్చింది. 13 మంది మృతదేహాలను ఐడెంటిఫై చేశారు. సాయంత్రం 6గంటలు.. ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ వేట్లపాలెంలో ప్రమాద స్థలిని సందర్శించారు. సాయంత్రం 6గంటల పది నిమిషాలు..వేట్లపాలెం ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 50వేల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. సాయంత్రం 6గంటల 30 నిమిషాలకు.. సీఎం చంద్రబాబు వేట్లపాలెంలో ప్రమాద స్థలిని పరిశీలించారు. వేట్లపాలెం ఘటనపై విచారణ జరుపుతామన్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగన్నారు.మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు సీఎం చంద్రబాబు . దోషుల ఆస్తులు జప్తు చేసి జీవితఖైదు పడేలా చేస్తామన్నారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా వుంటుందని భరోసానిచ్చారు సీఎం చంద్రబాబు. రాత్రి 10 గంటల 45 నిమిషాలకు.. రాజమండ్రి ఏయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాత్రి 11గంటల 40 నిమిషాలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..వేట్లపాలెం చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు. పేలుడు ఘటనకు గల కారణాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి పవన్ కల్యాణ్ ధైర్యం చెప్పారు.

**ఓనర్స్ అరెస్ట్**

వేట్లపాలెం బాణసంచా ప్రమాదంలో సూర్యశ్రీ ఫైర్ క్రాకర్స్ ఓనర్స్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. అడ బాల అర్జున్, సోదరుడు వీరబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిన్నటి ఘటన తర్వాత పరారైన యజమాని కొడుకును ప్రత్యేక బృందాలు గాలించి పట్టుకున్నాయి. యజమాని తండ్రి శ్రీనివాసరావు ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు.

# దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ







మొదటిపేజీ తరువాయి – విజయవాడ వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ అథార్టీ ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం'పై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ బలోపేతానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. రాజధాని నిర్మాణంలో భాగంగా జస్టిస్ సిటీలో న్యాయ వ్యవస్థకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా జుడిషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథార్టీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా యూనివర్శిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి కీలక విభాగాలన్నింటినీ ఒకే చోట ఇంటిగ్రేట్ చేస్తూ.. బెస్ట్ జుడిషియల్ సిటీని నిర్మిస్తామని తెలిపారు. ఈ బృహత్తర కార్యానికి సీజేఐ సహకారం కావాలని ఆయన కోరారు. అమరావతిలో 'నేషనల్ జుడిషియల్ అకాడమీ' ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన భూములు ఇవ్వడానికి, పూర్తి సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీజేఐకి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. తన తండ్రి కూడా గ్రామంలో పెద్దరికం వహించి, మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించారని తెలిపారు. కోర్టుల్లో కేసుల భారాన్ని తగ్గించేందుకు మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరిస్తే రూ. 10 వేలు, ఒకవేళ కేసులు పరిష్కారం కాకపోయినా రూ. 3 వేలు ప్రోత్సాహకంగా ఇస్తామని ప్రకటించారు. సత్వర న్యాయం అందడం వల్ల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ప్రజల అవసరాలకు అనుగుణంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 29,000 మందికి పైగా రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారని, వారి



త్యాగంతోనే ఈ నిర్మాణం సాధ్యమవుతోందన్నారు. పర్యావరణ హితంగా, ఆర్థికంగా బలమైన రాజధానిగా ఉండాలనే లక్ష్యంతో.. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బ్లూ-గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. అంతకుముందు సదస్సుకు విచ్చేసిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కు సీఎం చంద్రబాబు, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# 'అబ్రహాం లింకన్'పై ఇరాన్ దాడి...

మొదటిపేజీ తరువాయి – అంతా వట్టిదేనన్న అమెరికా సెంట్రల్ కమాండ్ ఇరాన్ ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్ కార్ప్స్ చేసిన ఈ ప్రకటనలో ఏమాత్రం వాస్తవం లేదని, అది పచ్చి అబద్ధమని అమెరికా సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. తమ అగ్రనేత మరణానికి ప్రతీకారంగా అమెరికా యుద్ధ నౌకపై నాలుగు బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేశామని ఇరాన్ ప్రచారం చేసుకుంది. అయితే, దీనిపై స్పందించిన అమెరికా సైన్యం ఓ ఫ్యాక్ట్ చెక్ విడుదల చేసింది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు అబ్రహాం లింకన్ నౌక దరిదాపుల్లోకి కూడా రాలేదని, నౌకకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని తేల్చి చెప్పింది. ఇరాన్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తోందని అమెరికా మండిపడింది. తమ నౌక పూర్తిగా సురక్షితంగా ఉందని, ఎప్పటిలాగే కార్యకలాపాలు కొనసాగుతున్నాయని సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఇరాన్ నుంచి పొంచి ఉన్న ముప్పును ఎదుర్కోవడానికి, అమెరికా పౌరులను రక్షించడానికి తాము చేపట్టిన ఆపరేషన్లలో భాగంగా.. అబ్రహాం లింకన్ నుంచి యుద్ధ విమానాలు యథావిధిగా నింగిలోకి ఎగురుతున్నాయని స్పష్టం చేసింది. ఇరాన్ దాడులను, బెదిరింపులను తిప్పికొట్టేందుకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని పేర్కొంది.

# మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు..

మొదటిపేజీ తరువాయి – కార్యాలయాలు జారీ చేసే హెచ్చరికలు, భద్రతా సూచనలను తప్పకుండా పాటించాలని కోరారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని పౌరులను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు రాష్ట్ర యంత్రాంగం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ఈ మేరకు అక్కడి ఎంబసీలతో టచ్‌లో ఉండాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, బహ్రెయిన్‌లోని తెలుగువారి భద్రతపై ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆరా తీశారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో బహ్రెయిన్‌లో ఆందోళన నెలకొంది. అక్కడ సుమారు 50 వేల మంది ఏపీ వాసులు ఉపాధి పొందుతుండగా, వారిలో అయ్యన్న సొంత నియోజకవర్గమైన నర్సీపట్నం వారే అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ క్రమంలో అక్కడి తెలుగువారితో ఫోన్‌లో మాట్లాడిన స్పీకర్.. ధైర్యంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని సూచించారు. ఆపద సమయంలో ఏపీఎన్ఆర్‌టీఎస్ ద్వారా సాయం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అయ్యన్న తెలిపారు. పరిస్థితి విషమిస్తే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో మాట్లాడి.. తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

# మార్చి 3న చంద్రగ్రహణం

మొదటిపేజీ తరువాయి – ఉన్నందున, రెండు రోజుల పాటు స్లాటెడ్ సర్వదర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయం ప్రకారం, మార్చి 1, 2 తేదీల్లో తిరుపతిలోని కౌంటర్లలో ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేయబడవు. టీటీడీ తెలిపిన వివరాల ప్రకారం, మార్చి 3వ తేదీన మధ్యాహ్నం 3:20 గంటల నుంచి సాయంత్రం 6:47 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఆగమశాస్త్ర నియమాల అనుసరించి, గ్రహణ సమయంలో ఆలయాన్ని మూసివేయనున్నారు. ఈ క్రమంలో మార్చి 3న ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు శ్రీవారి ఆలయ తలుపులు మూసి ఉంటాయి. ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం తర్వాత రాత్రి 7:30 గంటలకు ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. గ్రహణం కారణంగా మార్చి 3న శ్రీవారికి నిర్వహించే ఆర్జిత సేవలైన అష్టదళ పాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం వంటివాటిని టీటీడీ రద్దు చేసింది. వీటితో పాటు వీఐపీ బ్రేక్ దర్శనం, శ్రీవాణి, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలను కూడా రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. భక్తులను రాత్రి 8:30 గంటల నుంచి సర్వదర్శనానికి అనుమతిస్తారు. అయితే, మార్చి 4వ తేదీ దర్శనానికి సంబంధించిన ఎస్ఎస్‌డీ టోకెన్లను యథావిధిగా మార్చి 3న జారీ చేయనున్నట్లు టీటీడీ తెలిపింది. భక్తులు ఈ మార్పులను గమనించి, తమ ప్రయాణాలను అందుకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

# మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

మొదటిపేజీ తరువాయి – నిర్ణయాక వ్యవస్థ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్)తో ఆయన భేటీ కానున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా వైమానిక దాడులు చేయడం, ఇదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఈ పరిణామాల దృష్ట్యా భారత్ అప్రమత్తమైంది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరి పర్యటనలు ముగించుకుని రాత్రి 9:30 గంటల సమయంలో ప్రధాని ఢిల్లీ చేరుకుంటారు. వచ్చిన వెంటనే రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక శాఖ మంత్రులతో కూడిన సీసీఎస్ బృందంతో సమావేశమవుతారు. ఈ అత్యవసర భేటీలో ప్రధానంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, భారత్‌పై వాటి ప్రభావం గురించి చర్చించనున్నారు. ముఖ్యంగా యూఏఈ, ఇతర గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రత, ఇంధన భద్రత (చమురు ధరలు), సముద్ర వాణిజ్య మార్గాల రక్షణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అవసరమైతే భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు (ఎవాక్యుయేషన్) తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపైనా చర్చ జరగనుంది. అంతర్జాతీయంగా పరిస్థితులు వేగంగా మారుతున్న వేళ.. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు, వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునేందుకు మోదీ సర్కార్ ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

# ప్రపంచవ్యాప్తంగా 700కు పైగా విమాన సర్వీసులు రద్దు

మొదటిపేజీ తరువాయి – దృష్ట్యా సుమారు 700కు పైగా విమాన సర్వీసులు రద్దయినట్లు విమానయాన వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరికొన్ని విమానాలను సురక్షిత ప్రాంతాల మీదుగా దారి మళ్లించారు. అంతర్జాతీయ విమానయానానికి కీలకమైన పశ్చిమ ఆసియా గగనతలంపై ఆంక్షలు విధించడంతో ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా మధ్య నడిచే విమానాలపై తీవ్ర ప్రభావం పడింది. దుబాయ్, అబుదాబి, దోహా వంటి ప్రధాన గల్ఫ్ హబ్‌లలో విమాన సర్వీసుల షెడ్యూళ్లు తారుమారయ్యాయి. ఇరాన్, ఇజ్రాయెల్ గగనతలంపై ఆంక్షలు ఉండటంతో విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ దేశాల మీదుగా రాకపోకలు సాగించే భారతీయ విమానయాన సంస్థలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. ప్రముఖ సంస్థ ఇండిగో రానున్న మూడు రోజుల వ్యవధిలో ఏకంగా 350కి పైగా విమానాలను రద్దు చేసింది. మార్చి 1న 166, మార్చి 2న 162, మార్చి 3న 43 విమానాలను రద్దు చేసినట్లు సమాచారం. ఇది ఆ సంస్థ సాధారణ ఆపరేషన్లలో సుమారు 7 నుంచి 8 శాతంగా ఉంది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కూడా భద్రతా సూచనల మేరకు పలు సర్వీసులను రద్దు లేదా దారి మళ్లించాయి. ప్రపంచవ్యాప్తంగా ఎమిరేట్స్, లుఫ్తాన్సా వంటి దిగ్గజ సంస్థలు కూడా తమ షెడ్యూళ్లను మార్చుకున్నాయి. యుద్ధ ప్రభావిత ప్రాంతాలను తప్పించి, సుదీర్ఘమైన రూట్లలో విమానాలను నడుపుతుండటంతో ప్రయాణ సమయంతో పాటు ఇంధన వినియోగం భారీగా పెరిగింది. ఇది ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విమానయాన రంగానికి అదనపు భారంగా మారింది. పరిస్థితి సద్దుమణిగితే తప్ప విమాన సర్వీసులు సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని నిపుణులు అంటున్నారు.


# ఇరాన్‌పై పోరులో తొలిసారిగా అమెరికాకు ప్రాణనష్టం ముగ్గురు సైనికుల మృతి

**తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న ఐదుగురు సైనికులు**

**యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌పై దాడి వార్తలను ఖండించిన అమెరికా**

**కొనసాగుతున్న మేజర్ కంబాట్ ఆపరేషన్స్**

**ఇప్పటికే దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ**



ఇరాన్‌పై అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో తొలిసారిగా అగ్రరాజ్యానికి ప్రాణనష్టం చోటుచేసుకుంది. ఈ ఆపరేషన్‌లో తమ దేశానికి చెందిన ముగ్గురు సర్వీస్ మెంబర్స్ (సైనికులు) మరణించారని, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారని యూఎస్ సెంట్రల్ కమాండ్ (జజుచీజూవీ) ఆదివారం అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం అక్కడ మేజర్ కంబాట్ ఆపరేషన్స్ (భారీ స్థాయి యుద్ధ చర్యలు) కొనసాగుతున్నాయని, పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉందని అధికారులు తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు సమాచారం అందించిన 24 గంటల తర్వాతే వారి వివరాలను వెల్లడిస్తామని సైన్యం స్పష్టం చేసింది. మరికొందరు సైనికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారని, వారికి చికిత్స అందించి తిరిగి విధుల్లోకి తీసుకుంటామని పేర్కొంది. ఇరాన్ మిలిటరీ, సెక్యూరిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను లక్ష్యంగా చేసుకుని అమెరికా ఈ ఆపరేషన్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. మరోవైపు, తమ యుద్ధ నౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'పై ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేశారన్న వార్తలను సెంట్రల్ కమాండ్ తీవ్రంగా ఖండించింది. ఇరాన్ క్షిపణులు తమ నౌక దరిదాపుల్లోకి కూడా రాలేదని, ఆ వార్తలు పచ్చి అబద్ధమని కొట్టిపారేసింది. అబ్రహం లింకన్ నౌక సురక్షితంగా ఉందని, ఇరాన్ ముప్పును ఎదుర్కోవడంలో కీలక పాత్ర పోషిస్తోందని స్పష్టం చేసింది. ఇప్పటికే అమెరికా జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో పాటు ఆ దేశ అగ్రనేతలు మరణించిన నేపథ్యంలో.. తాజా పరిణామాలు వాషింగ్టన్‌లోనూ చర్చనీయాంశంగా మారాయి. సైనికుల మరణాలతో ఈ ఆపరేషన్ లక్ష్యాలు, కాలపరిమితిపై అమెరికా చట్టసభ సభ్యులు ఆరా తీస్తున్నారు.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
సోమవారం 02-03-2026

## విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

30 రోజుల పని దినాలు కల్పించాలి -- జిల్లా విద్యుత్ శాఖ అధికారికి వినతి



**కోయిలకొండ, మార్చి 01 (నిజం న్యూస్):** జిల్లాలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించి, న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ ఆదివారం వారు జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా విద్యుత్ శాఖ అధికారి (ఎస్సీ) భీమా నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీటర్ రీడర్లు మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ, మండల, జిల్లా స్థాయిల్లో విధులు నిర్వహిస్తున్న తమకు ప్రతి నెల 30 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తక్కువ పని దినాలతో జీవనోపాధి కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విధుల సమయంలో తాము కేవలం మీటర్ రీడింగ్ మాత్రమే కాకుండా, లైన్మెన్ పనులు కూడా చేయాల్సి వస్తోందని, విద్యుత్ స్తంభాలు ఎక్కి ప్రమాదకర పరిస్థితుల్లో పనులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. మార్చి 1వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని విద్యుత్ మీటర్ రీడర్లు సమ్మెబాట పట్టనున్నట్లు స్పష్టం చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సమ్మెలో కూడా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను ఆమోదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాలకు చెందిన విద్యుత్ మీటర్ రీడర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజాన్ కానుకలు రెడీ...

జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి వెల్లడి...




**భువనగిరి మార్చి మార్చి 01 (నిజం న్యూస్):** రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంజాన్ కానుకగా తోఫా పంపించారని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని జయమ్మ చెప్పారు. ఆదివారం నాడు ఆమె విడుదల చేసిన ఉపకారణంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సలహాలోనే ప్రస్తుత సంవత్సరం కూడా ముస్లిం మైనార్టీలకు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని, సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంజాన్ తోఫా పంపించారని తెలిపారు. రంజాన్ సందర్భంగా నిర్వహించే ఇఫ్తార్ విందు తేదీని సైతం ప్రకటిస్తామని అన్నారు. ఆలేరు నియోజకవర్గానికి చెందిన 2 లక్షల మందికి, భువనగిరి నియోజకవర్గానికి మూడు లక్షల మందికి తోఫాలు మంజూరు అయ్యాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి, మజీద్ కమిటీ, తమ తమ వార్డులలో ఉన్న నిరుపేదలకు ఈ తోఫాలను అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇతర వివరాలకు జూనియర్ అసిస్టెంట్ మజీద్ కమిటీలను సంప్రదించాలని సూచించారు....

## మునుగోడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన : కాంగ్రెస్ శ్రేణులు...!



**చండూరు మండలం మార్చి 01 (నిజం న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తమ ప్రియతమ నాయకుడు రాజగోపాల్ రెడ్డిని,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, యువజన నాయకులు కురుపాటి నరేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మునుగోడు నియోజకవర్గ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా,విద్యా రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు..నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు..ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న క్యామ....



**ఆలేరు మార్చి 01 (నిజం న్యూస్):** హైదరాబాద్ లోని ఉప్పల్ కు చెందిన గొరిగే బిక్షపతి కురుమ దశదిన కార్యక్రమం ఆదివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ హాజరై బిక్షపతి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు....

## పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 12 వ పీఠాధిపతిగా ఏకగ్రీవ ఎన్నిక

బంగారు కిరీటం జపమాలతో సన్మానశీ..



**రంగారెడ్డి మార్చి 01 (నిజం న్యూస్):** కడప జిల్లా కందిమల్లయాపల్లి మఠం పీఠాధిపతిగా వీరధర్మజ వెంకటాపతినీ 12వ పీఠాధిపతిగా ఎండోమెంట్ అధికారులు. వంశపారపర్య కుటుంబ సభ్యులు. వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాన్ని సందర్శించి మాతృమూర్తి ప్రభావతి, కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి. కడప జిల్లా కందిమల్లయాపల్లి వీర ధర్మజ వెంకటాధీపతిని కలవడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు. అభిమానులు బ్రహ్మంగారి పేరును పది కాలాలపాటు నిలబెట్టిన మంచి పేరును కొనసాగించాలని ప్రజానీకానికి మేలు జరిగేలా పీఠాధిపతిని కోరుకున్నారు

## మైనార్టీ యువజన విభాగం భవనాన్ని తక్షణమే పూర్తి చేయాలి

బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ జమాల్ డిమాండ్...



**ఆలేరు మార్చి 01 (నిజం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న మైనార్టీ యువజన విభాగం భవనం పూర్తి చేసేందుకు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ ఎండి జమాల్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

## మేం చిన్ననాడు చదువుకునేటప్పుడు బడిలో కులాల గురించి తెలియదు...!

అన్ని కులాల వాళ్ళం ఒకే బడిలో చదువుకునేవాళ్ళం

మళ్లీ ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో కులాలకు అతీతంగా అందరూ కలిసి చదువుకోవచ్చు

దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చింది

ఈ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు

మునుగోడు లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు భూమి పూజ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి









**ప్రతినిధి కురుపాటి గణేష్ మునుగోడు మార్చి 01 (నిజం న్యూస్):** మునుగోడులో ని దుబ్బ కాలువ రోడ్డులో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, టీ జీ ఈ డబ్ల్యు ఐ డి సి ఎండి గణపతి రెడ్డి గార్లతో కలిసి భూమిపూజ చేసారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు.. అనంతరం అందరితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు....

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్...!**

మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో 2500 మంది విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం చేసుకోవడం శుభపరిణామం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు...!**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆధ్వర్యంలో 79 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ప్రారంభమవుతున్నాయి వీటిలో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు చదువుకోబోతున్నారు మేము చిన్ననాటి చదువుకునేటప్పుడు కులాల గురించి తెలియదు,అన్ని కులాల అన్ని మతాలవారు ఒకే ప్రాంగణంలో చదువుకునేవాళ్లం ఇప్పుడు ఇవి కూడా అలాంటి పాఠశాలే ఈ పాఠశాలలో అన్ని కులాల వారు అన్ని మతాలవారు కలిసిమెలిసి చదువుకోవచ్చు గత ప్రభుత్వం విద్యను గాలికి వదిలేసింది కొందరికి బర్లిచ్చారు కొందరికి గొర్లిచ్చారు కొందరికి చేప పిల్లలు ఇచ్చారు..కానీ నాణ్యమైన విద్యను అందించలేదు విద్య వైద్యాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసింది

**కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ...!**

దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చింది,ఈ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోంది రాబోయే రెండు సంవత్సరాలలో ఈ స్కూలు నిర్మాణం పూర్తి అవుతుంది,గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసింది అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లాభమయ్యాయి తెలంగాణ రాష్ట్రంలో 76 లక్షల ముప్పై ఐదువేల 115 మంది విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్నారు ప్రైవేట్ సెక్టార్ లో 44 లక్షల మంది విద్యార్థులు చదివితే ప్రభుత్వ సెక్టార్లో 24 లక్షల మంది చదువుతున్నారు విద్య మొత్తం కార్పోరేట్ చేతిలోకి వెళ్ళిపోయింది,కనీసం 50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్లో చదివే అవకాశం రావాలి బడ్జెట్లో 10 నుండి 15% బడ్జెట్ కేటాయిస్తే సాధ్యమవుతుంది బడ్జెట్లో విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలి,మునుగోడు నియోజకవర్గంలో 330 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి.. వీటిలో చదివే విద్యార్థుల సంఖ్య 9, 700 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు,మునుగోడులో విద్యావ్యవస్థలో సమూల మైన మార్పులు తీసుకురావాల్సి ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెస్ చార్జీలను పెంచాం విద్య విషయంలో రాబోయే రోజుల్లో చాలా చేయాల్సి ఉంది హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదు నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గం ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉంది మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం..

**నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్...!**

నల్లగొండ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించే జిల్లా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్న

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారి కామెంట్స్...!**

ఇంటిగ్రేటెడ్ స్కూలు ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారికి శుభాభినందనలు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజ్ గోపాల్ రెడ్డి గారు తనవంతు ప్రయత్నం చేస్తున్నారు భవిష్యత్తులో పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించే ప్రయత్నం జరుగుతుంది,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి,అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులు ఉన్నాయి విద్యా వైద్యంపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి విద్యా వైద్యాన్ని కార్పొరేట్ శక్తులు వ్యాపారంగా మార్చాయి ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నది నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల రావడం శుభ పరిణామం...

## స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలి

ఎల్లవేళల అందుబాటులో ఉంటాం ..

పట్టణాల సమస్యల పరిష్కారం ప్రాధాన్యం ..

కామారెడ్డి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మేయర్, చైర్ పర్సన్,కౌన్సిలర్ల కు ఘన సన్మానము









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 01 (నిజం న్యూస్):** ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యాక స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలనీ ప్రజలకు సేవ చేయడంలోనే సంతోషం ఉందని నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి కరాటే రమేష్ ముదిరాజ్ అన్నారు. నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి రమేష్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, నిజామాబాద్ కార్పొరేటర్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు, బాన్సువాడ, ఎల్లారెడ్డి కౌన్సిలర్లకు ఆదివారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. సన్మాన సభలో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ ప్రజలకు పట్టణవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేయడంలో సంతోషం ఉందన్నారు. నిజామాబాద్ కామారెడ్డి పట్టణాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. సమాజ సేవ చేసే వారికి ఓటమి ఉండదన్నారు. రూపాయి ఖర్చు లేకుండా సేవ చేయడంతో మేయర్ పీఠం ముదిరాజ్ బిడ్డగా అవకాశం వచ్చిందని నిజామాబాద్ మేయర్ ఉమారాణి కరాటే రమేష్ అన్నారు. సేవ చేయడం ఆపదలో ఉన్న వారిని ఆదుకునే అవకాశం ప్రజాప్రతినిధులుగా తమకు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అండతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేష్ గౌడ్ షబ్బీర్ అలీ సహకారంతో మేయర్ మున్సిపల్ చైర్మన్ పదవులు వచ్చయన్నారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. ముదిరాజులను బీసీ డీ నుండి ఏ గ్రూపు ఏ గ్రూపులోకి మార్చాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య గృహిణి అయిన తనకు కీలకమైన ముఖ్యమైన నిజామాబాద్ మేయర్ పదవి దొరకడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. స్వార్థం లేకుండా సేవలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్యులకు గృహిణులకు కీలక పదవులు దొరకడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమనీ నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ సమస్యల పరిష్కారానికి శ్రద్ధ వహిస్తానన్నారు. నిజామాబాద్ మేయర్ పేరు తన పేరు ఉమారాణి కావడం, ఇద్దరం నిజామాబాద్ కు కామారెడ్డికి ప్రథమ పౌరురాలు కావడం యాదృచ్ఛిక మన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మేయర్ చైర్ పర్సన్ పదవులు పొందడం సంతోషమని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి అన్నారు. కామారెడ్డి పట్టణాన్ని కులమతాలకతీతంగా అభివృద్ధి చేస్తామన్నారు. విద్యతో జాతి అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షులు మహేష్ గౌడ్ అడ్వైజర్ షబ్బీర్ ల సహకారంతో తమకు పదవులు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. ముదిరాజులలో సంఘటితం, ఐక్యత కావాల్సిన అవసరం ఉందన్నారు. అత్యధిక ముదిరాజులు పేదలన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు. నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్, నిజామాబాద్ కార్పొరేటర్ మటము పవన్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు పిట్ల వేణుగోపాల్, గేరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, కాళ్ల రాజమణి గణేష్, దాకి అరవింద్, సునుగురి భాను ప్రకాశ్, బాన్సువాడ కౌన్సిలర్ లింగమేశ్వర్, ఎల్లారెడ్డి కౌన్సిలర్ దుంపల మంజుల శంకర్ లకు కామారెడ్డి పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మూడు ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముదిరాజ్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, నీలకంఠం జిల్లా అధ్యక్షులు భూపాల్ విజయానంద్, బట్టు విట్టల్, పట్టణ అధ్యక్షులు కాళ్ల గంగారాజు, ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, ముదిరాజ్ సంఘ నాయకులు పిల్లి మల్లేష్, చింతల రమేష్, గోలివాడ శంకర్, గోలివాడ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

కూకట్పల్లి నియోజకవర్గంలోని బోయిన్పల్లి డివిజన్లో భారీ రాజకీయ ప్రకంపనలు.





కూకట్పల్లి ప్రతినిధి, **మార్చి 01 (నిజం న్యూస్):** బోయిన్పల్లి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్ శివానంద్ ఈ రోజు వందలాది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో నమ్మకం కోల్పోవడం అలాగే ఆ పార్టీలో అంతర్గత కలహాలు పెరిగి అనిశ్చితి నెలకొనడంతో సరైన నాయకత్వం లేకపోవడం వల్ల నాయకులకు కార్యకర్తలకు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడం వల్ల దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలపడుతుండడం.... కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల హృదయాలను గెలుచుకోవడం అలాగే జరుగుతున్న ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతుండడం చూసి పార్టీకి ఆకర్షితులై భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం అహర్నిశలు పని చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని..... ఇప్పటికే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరచడంలో మొదటి స్థానంలో ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, నాగిరెడ్డి, దండు గల యాదగిరి, షేరీ సతీష్ రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, రమేష్,రాజేందర్ ,అస్లాం, అశోక్ ,మల్లికార్జున, శ్రీరాములు,లక్ష్మయ్య, మేకల రమేష్ ,కుక్కల రమేష్, పుష్ప రెడ్డి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారానే మానసిక ఉల్లాసం

మున్సిపల్ కౌన్సిలర్ కళ్యాణి...





**ఆలేరు మార్చి 01 (నిజం న్యూస్):** శ్రీనాథ్ ద్వారానే యువతలో మానసిక ప్రశాంతత, శారీర దారుఢ్యం అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ కౌన్సిలర్ బీజని కళ్యాణి మధు అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటన్, టాలెంట్ టెస్ట్, చెస్, క్యారం పోటీలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ కలిసి, టాస్ వేసి, క్రీడలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం మాట్లాడుతూ ఈ క్రీడల ద్వారా యువత తమలో దాగివున్న సృజనాత్మక క్రీడా దృక్పథాన్ని బయట ప్రపంచానికి చాటి చెప్పి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ యూత్ అధ్యక్షులు సీస శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి సరాబు సంతోష్ కుమార్, యువజన విభాగం నాయకులు కాసుల బాధ శశి ప్రీతం అలియాస్ బన్నీ, బజరంగ్ యూత్ సభ్యులు మార్గం క్రాంతి, బరిగే వెంకటేష్, గడ్డల ఉదయ్, క్రీడాకారులు, క్రీడా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక ఉద్యమి సభ్యత్వ నమోదు శిబిరాని ప్రారంభించిన పార్టీ సైబరాబాద్ కార్పొరేషన్ కో- ఆర్డినేటర్: ప్రేమ కుమార్



కూకట్పల్లి ప్రతినిధి, **మార్చి 01 (నిజం న్యూస్):** ఈ రోజు కూకట్‌పల్లి నియోజకవర్గం లోని గాయత్రి నగర్ డివిజన్ పవన్ నాయుడు, బండారు ప్రసన్న అంజనీయులు ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ క్రియాశీలక ఉద్యమి సభ్యత్వ నమోదు శిబిరానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ కార్పొరేషన్ కో- ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసైనికులు, వీర మహిళలు బాధ్యతగా గాయత్రి నగర్ డివిజన్ లోని ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరించి పార్టీ లోకి ఆహ్వానించి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలి దయాకర్, కొల్లా శంకర్,వేముల మహేష్, ప్రభు చైతన్య, రణదీప్ మరియు గాయత్రి నగర్ డివిజన్ జనసైనికులు జాలరవి, రామారావు ,వీర బాబు , వీర మహిళలు లక్ష్మి, ప్రమీల, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిజం
దృష్టి తెలుగు న్యూస్
సోమవారం 02-03-2026

## మెగా ఫ్యామిలీలో మరో సర్ ప్రైజ్ ఎంట్రీ



ఈ పాటతో ఒక కొత్త టాలెంట్ టాలీవుడ్‌కి పరిచయమైంది. ఆమే నైరా.
ఈమె ఎవరో కాదు మెగాస్టార్ చిరంజీవి సోదరి మాధవి గారి కుమార్తె.


మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకరవరప్రసాద్ గారు సినిమా ఈ సంక్రాంతికి రిలీజై బాక్సాఫీస్ దగ్గర మంచి కలెక్షన్లతో దూసుకుపోతోంది. సినిమా సక్సెస్ ఎంజాయ్ చేస్తున్న టైంలో మేకర్స్ లేటెస్ట్ గా ఈ మూవీలోని ఫ్లైయింగ్ హై వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ పాటతో ఒక కొత్త టాలెంట్ టాలీవుడ్‌కి పరిచయమైంది. ఆమే నైరా. ఈమె ఎవరో కాదు మెగాస్టార్ చిరంజీవి సోదరి మాధవి గారి కుమార్తె. అనిల్ రావిపూడి, నిర్మాత సుస్మిత సోషల్ మీడియా వేదికగా నైరాను పరిచయం చేస్తూ ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేశారు. మెగా ఫ్యామిలీ నుంచి మరో వారసురాలు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడం ఇంట్రెస్టింగ్ గా మారింది. బాలీవుడ్ బైసెప్స్ క్రేజ్.. హృతిక్ రోషన్ ఇంట్రెస్టింగ్ పోస్ట్ వైరల్! నైరా సింగింగ్‌లో ప్రాపర్ ట్రైనింగ్ తీసుకున్నట్టు తెలుస్తోంది. సింగపూర్‌లోని లాసాల్ కాలేజ్ ఆఫ్ ది ఆర్ట్స్ లో పాప్ మ్యూజిక్ స్టూడెంట్‌గా ఉన్న ఆమెకు ఈ సినిమాలో ఛాన్స్ రావడం ఒక మంచి బిగినింగ్ అని చెప్పొచ్చు. ఫ్లైయింగ్ హై సాంగ్‌లో ఆమె వాయిస్ చాలా ఫ్రెష్ గా ఉండటమే కాకుండా ఈ తరం ఆడియన్స్‌కి నచ్చేలా ఉంది. నైరా పెర్ఫార్మెన్స్ చూసి సుస్మిత కొణిదెల ఎమోషనల్ అయ్యారు. తన నాన్న సినిమాలో తన కజిన్ పాట పాడటం గర్వంగా ఉందని ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. నైరా వాయిస్‌లో మంచి క్లారిటీ స్టైల్ ఉన్నాయని.. సింగర్‌గా ఆమెకు మంచి ఫ్యూచర్ ఉంటుందని విష్ చేశారు. మెగా ఫ్యామిలీ నుంచి ఇప్పటివరకు హీరోలు హీరోయిన్లు మాత్రమే వచ్చారు కానీ ఒక సింగర్ రావడం ఇదే మొదటిసారి. దుల్కర్ ను చూసి అందరూ నేర్చుకోవాల్సిందే! ఇప్పటికే ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవడానికి నైరా వేసిన ఈ మొదటి అడుగు చాలా ప్రామిసింగ్‌గా కనిపిస్తోంది. ఇక మన శంకరవరప్రసాద్ గారు సినిమా ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో మంచి ట్రాక్ లో వెళుతోంది. పండగ సెలవులు ముగిసిన తరువాత కూడా లెక్క ఏమాత్రం తగ్గడం లేదు. సోమవారం కూడా మంచి కలెక్షన్స్ వచ్చాయి. అనిల్ రావిపూడి మేకింగ్ స్టైల్ లో మెగాస్టార్ కామెడీ టైమింగ్ పర్ఫెక్ట్ గా సెట్ కావడంతో చాలా రోజుల తరువాత పర్ఫెక్ట్ సినిమా పడింది. ఆడియెన్స్ ఫ్యామిలీస్ తో కలిసి సినిమాను ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సంక్రాంతికి పోటీ ఎంత ఉన్నా కూడా బాస్ పవర్ ఏమిటో మరోసారి రుజువైంది. ఇక సినిమాలో నయనతార హీరోయిన్ గా నటించగా భీమ్స్ ఇచ్చిన మ్యూజిక్ కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసింది.

## దుల్కర్ ను చూసి అందరూ నేర్చుకోవాల్సిందే!



ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాత ఎవరైనా సరే స్టార్లుగా మారాలనే ప్రయత్నిస్తుంటారు. ఒక యాక్టర్ కు స్టార్ స్టేటస్ వచ్చిందంటే అదే తన బిగ్గెస్ట్ అఛీవ్‌మెంట్ గా ఫీలవుతుంటారు. కానీ అసలు ఎలాంటి కథలను ఎంచుకోవాలి? ఆడియన్స్ కు ఎలాంటి సినిమాలు నచ్చుతాయనేది బేరీజు వేసుకోవడమే వారిని స్టార్‌డమ్ వైపు అడుగులు పడేలా చేస్తుంది. కథల ఎంపిక విషయంలో దుల్కర్ భిన్నం స్టోరీ సెలెక్షన్ విషయంలో ఎంతో ఎక్స్‌పీరియెన్స్ ఉన్న వాళ్లు కూడా కొన్నిసార్లు ఫెయిలవుతుంటారు. అందరికీ ఈ సెలెక్షన్ లో ప్రావీణ్యం ఉండదు. కానీ మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ మాత్రం స్టోరీ సెలెక్షన్ విషయంలో మిగిలిన అందరి కంటే భిన్నంగా కనిపిస్తున్నారు. రీసెంట్ గా ఆయన సెలెక్ట్ చేసుకుంటున్న సినిమాలు, ఆయన రిజెక్ట్ చేసిన సినిమాలు ఈ విషయాన్ని చాలా క్లియర్ గా అర్థమయ్యేలా చేస్తున్నాయి. బాలీవుడ్ బైసెప్స్ క్రేజ్.. హృతిక్ రోషన్ ఇంట్రెస్టింగ్ పోస్ట్ వైరల్! డిజాస్టర్ సినిమాలను వదులుకున్న దుల్కర్ రీసెంట్ టైమ్స్ లో వచ్చిన అతి పెద్ద డిజాస్టర్ల ను దుల్కర్ తెలివిగా వదిలేయడం ఆయన్ని అందరిలా కాదని తెలియచేస్తుంది. మామూలుగా ఎవరైనా సరే ఒక సక్సెస్ వచ్చినప్పుడు తర్వాతి సినిమా విషయంలో కథ గురించి పెద్దగా ఆలోచించకుండా సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుంటారు. కానీ దుల్కర్ అలా కాదు. కథ విషయంలో ఆయన చాలా పర్టిక్యులర్ గా ఉంటారని ఇండియన్2, థగ్ లైఫ్, పరాశక్తి లాంటి సినిమాలను వదులుకోవడం ద్వారా తెలుస్తోంది. తెలంగాణలో రేట్ల పెంపు.. వేసవి చిత్రాల సంగతేంటి? మొదట్లో ఈ సినిమాలను రిజెక్ట్ చేసినందుకు దుల్కర్ పలు విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, ఆయా సినిమాలు రిలీజైన తర్వాత అందరికీ దుల్కర్ నిర్ణయమే కరెక్ట్ అనిపించింది. ఇండియన్2, థగ్ లైఫ్ లాంటి సినిమాలకు స్టార్ డైరెక్టర్లు దర్శకత్వం వహిస్తున్నారని తెలిసి కూడా దుల్కర్ తొందరపడలేదు. స్క్రిప్ట్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉన్న దుల్కర్ ఆ సినిమాలను వదిలేసి మంచి పని చేశారని ఇప్పుడందరూ అంటున్నారు. ఈ విషయంలో మిగిలిన స్టార్లు కూడా దుల్కర్ లాగానే కథల విషయంలో జాగ్రత్తలు ఆలోచిస్తే చాలా వరకు డ్యామేజ్ ను కంట్రోల్ చేసే అవకాశముంది. ఇక దుల్కర్ కెరీర్ విషయానికొస్తే రీసెంట్ గా కాంత మూవీతో ప్రేక్షకుల్ని పలకరించిన దుల్కర్, ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్ పవన్ సాదినేని డైరెక్షన్ లో ఆకాశంలో ఒక తార అనే సినిమా చేస్తున్నారు.

## బాలీవుడ్ బైసెప్స్ క్రేజ్.. హృతిక్ రోషన్ ఇంట్రెస్టింగ్ పోస్ట్ వైరల్!







బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ అంటేనే గుర్తొచ్చేది అదిరిపోయే ఫిజిక్, డ్యాన్స్. వయసు పెరుగుతున్నా తన బాడీని మెయింటైన్ చేయడంలో అతను ఎప్పుడూ ముందుంటారు. లేటెస్ట్ గా హృతిక్ సోషల్ మీడియాలో తన ఫిట్నెస్ జర్నీకి సంబంధించిన కొన్ని ఫోటోలను షేర్ చేశారు. 1984 నుంచి నిన్నటి వరకు తన బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ ఎలా సాగిందో చూపిస్తూ పెట్టిన ఈ పోస్ట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. సాధారణంగా సెలబ్రిటీలు తమ సక్సెస్ గురించి లేదా కొత్త సినిమాల గురించి పోస్టులు పెడుతుంటారు. కానీ హృతిక్ మాత్రం తనలోని ఒక చిన్న వీక్నెస్ లేదా అబ్సెషన్ గురించి చాలా ఓపెన్ గా మాట్లాడారు. ఎన్ని పుస్తకాలు చదివినా, జీవితం గురించి ఎంతటి అవగాహన పెంచుకున్నా.. తనలోని ఒక పాత అలవాటు మాత్రం అస్సలు పోవడం లేదని ఆయన చెప్పుకొచ్చారు. ఆ మాటే ఇప్పుడు ఆడియన్స్ ని బాగా ఆకట్టుకుంటోంది. ూశ్రీంశీ =ముః - దుల్కర్ ను చూసి అందరూ నేర్చుకోవాల్సిందే! ముఖ్యంగా ఈ "బాలీవుడ్ బైసెప్స్" మీద తనకు ఉన్న పిచ్చి అస్సలు తగ్గడం లేదని హృతిక్ నిజాయితీగా ఒప్పుకున్నారు. జిమ్ లో వర్కౌట్ చేస్తూ తన బైసెప్స్ చూపిస్తున్న ఫోటోలను పోస్ట్ చేస్తూ.. "నేను దీని నుంచి ఎప్పటికైనా బయటపడతానని ఆశిస్తున్నాను, నా కోసం ప్రార్థించండి" అంటూ సరదాగా రాశారు. ఫిట్నెస్ పై ఆయనకున్న ఆ క్రేజ్ వల్లే నేటి తరం యువతకు కూడా ఒక ఐకాన్ గా నిలిచారు. హృతిక్ గత ఏడాది 'వార్ 2' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ స్పై థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మ్యాజిక్ చేయలేకపోయింది. సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా, అందులో హృతిక్ పర్ఫార్మెన్స్ లుక్ కు మాత్రం మంచి మార్కులే పడ్డాయి. ఆ సినిమా తర్వాత వస్తున్న ఇలాంటి పర్సనల్ అప్‌డేట్స్ ఫ్యాన్స్ లో మళ్ళీ జోష్ నింపుతున్నాయి. తెలంగాణలో రేట్ల పెంపు.. వేసవి చిత్రాల సంగతేంటి? ప్రస్తుతం ఫ్యాన్స్ అందరూ 'క్రిష్ 4' అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్నారు. సూపర్ హీరో మూవీగా ఇండియాలోనే సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ ఫ్రాంచైజీ నుంచి నాలుగో పార్ట్ ఎప్పుడు వస్తుందా అని అంతా ఆసక్తిగా ఉన్నారు. ఇంకా ఈ ప్రాజెక్ట్ గురించి అప్‌డేట్స్ రావాల్సి ఉన్నప్పటికీ, హృతిక్ తన బాడీని ఇలా పక్కాగా సిద్ధం చేసుకుంటున్నారంటే త్వరలోనే క్రిష్ గా రాబోతున్నారని అంతా ఫిక్స్ అయిపోతున్నారు. ఏదేమైనా హృతిక్ రోషన్ తన "బాలీవుడ్ బైసెప్స్" అబ్సెషన్ తో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించారు. సినిమాల సక్సెస్ ఫెయిల్యూర్స్ పక్కన పెడితే, తన ఫిట్నెస్ విషయంలో చూపిస్తున్న డెడికేషన్ మాత్రం మెచ్చుకోదగ్గది. బహుశా అందుకే ఆయన బాలీవుడ్ లో ఎప్పటికీ మోస్ట్ స్టైలిష్ స్టార్ గా కొనసాగుతున్నారు.

## తెలంగాణలో రేట్ల పెంపు.. వేసవి చిత్రాల సంగతేంటి?



తెలంగాణలో సినిమా టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతి విషయంలో హైకోర్టు ఇటీవల జారీ చేసిన మార్గదర్శకాలు టాలీవుడ్ నిర్మాతలకు ఇప్పుడు కొత్త తలనొప్పిగా మారాయి. సినిమా విడుదలకు కనీసం 90 రోజుల ముందే టికెట్ హైక్ కోసం దరఖాస్తు చేసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. ఆ నిబంధన కచ్చితంగా అమలు చేస్తే రాబోయే చాలా సినిమాల విడుదల ప్రణాళికలు పూర్తిగా మారే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటి వరకు తెలంగాణలో సినిమాల విడుదలకు ముందు చివరి దశలో కూడా అనుమతులు తీసుకునే అవకాశం ఉండేది. కానీ తాజా ఆదేశాలతో ఆ సడలింపు ఇక ఉండదని తెలుస్తోంది. విడుదల తేదీ ఖరారు చేసిన వెంటనే మూడు నెలల ముందే ప్రభుత్వ అనుమతుల ప్రక్రియ మొదలు పెట్టాల్సి ఉంటుంది. అయితే వాస్తవ పరిస్థితుల్లో చాలా సినిమాల విడుదల తేదీలు ఒక నెల ముందు మాత్రమే ఖరారవుతుంటాయి. బాలీవుడ్ బైసెప్స్ క్రేజ్.. హృతిక్ రోషన్ ఇంట్రెస్టింగ్ పోస్ట్ వైరల్! షూటింగ్ ఆలస్యం కావడం, వీఎఫ్ ఎక్స్ పనులు పూర్తి కాకపోవడం, ఇతర పెద్ద సినిమాలతో క్లాష్ నివారించడానికి తేదీలు మార్పు చేయడం వంటి కారణాలతో చివరి నిమిషంలో షెడ్యూల్ మారుతుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో 90 రోజుల ముందే అనుమతులు కోరడం కష్టమని నిర్మాతలు చెబుతున్నారు. అయితే వేసవి సీజన్ లో విడుదల కావాల్సిన పెద్ద సినిమాలపై ఆ నిబంధన ప్రభావం ఎక్కువగా పడనుంది. చిరంజీవి నటిస్తున్న విశ్వంభర, పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్, రామ్ చరణ్ పెద్ది, నాని ది ప్యారడైజ్, నాగ చైతన్య వృష కర్మ, అడవి శేష్ డెకాయిట్, వరుణ్ తేజ్ కొరియన్ కనకరాజు, సాయి ధరమ్ తేజ్ సంబరాల ఏటి గట్టు, నిఖిల్ స్వయంభూ, అఖిల్ లెనిన్, శర్వానంద్ బైకర్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ టైసన్ నాయుడు వంటి చిత్రాలు వేసవిలో రావొచ్చని ప్రచారం ఉంది. అయితే వీటి విడుదల తేదీలు ఇప్పటికీ ఖరారు కాలేదు. ూశ్రీంశీ =ముః - దుల్కర్ ను చూసి అందరూ నేర్చుకోవాల్సిందే! ఇప్పుడు ఆ సినిమాలన్నీ కొత్త నిబంధనల ప్రకారం ముందుగా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. లేకపోతే టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతి లభించకపోవచ్చు. దీంతో విడుదల తేదీలు మారే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. ఇప్పటికే పెద్ద బడ్జెట్ సినిమాలకు టికెట్ రేట్ల పెంపు కీలక అంశంగా మారింది. మొదటి వారం కలెక్షన్ల మీదే లాభనష్టాలు ఆధార పడుతుండటంతో అనుమతులు రాకపోతే నిర్మాతలకు ఆర్థిక భారం తప్పదని విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఇలాంటి నిబంధనలు లేవు. అక్కడ ప్రభుత్వ అనుమతులు సులభంగా లభిస్తున్నాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దీంతో తెలంగాణలో మాత్రమే ఈ విధానం అమలైతే నిర్మాతలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏదేమైనా కొత్త నిబంధనపై ప్రభుత్వ వైఖరి ఎలా ఉండబోతోందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

## నాని డైరెక్టర్‌తో ట్రాక్ మారుస్తున్న మాస్ రాజా!



ఓటీటీల ప్రభావం తరువాత ప్రేక్షకుల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. డిజిట్ ప్లాట్ ఫామ్‌ల వాడకం పెరిగిన తరువాత ప్రపంచ నలుమూల కంటెంట్ ప్రేక్షకులకు అందుబాటులోకి వచ్చేస్తోంది. దీంతో నచ్చిన వాటికి మాత్రమే ఆడియన్స్ పట్టం కడుతున్నారు. ఆదరిస్తున్నారు. దీంతో హీరోల్లో జాగ్రత్త మొదలైంది. కథల ఎంపిక విషయంలో హీరోలు, డైరెక్టర్లు చిన్న పొరపాటు చేసినా బాక్సాఫీస్ వద్ద భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. ూశ్రీంశీ =ముః - బాలీవుడ్ బైసెప్స్ క్రేజ్.. హృతిక్ రోషన్ ఇంట్రెస్టింగ్ పోస్ట్ వైరల్! దీంతో ప్రతి సినిమా స్టోరీ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కొత్త తరహా కంటెంట్‌లకే పెద్ద పీట వేస్తూ తమ పంథాకు భిన్నంగా అడుగులు వేస్తున్నారు. మాస్ మహారాజా కూడా ఇప్పుడు ఇదే ఫార్ములాని ఫాలో అవుతున్నాడు. మాస్ యాక్షన్ డ్రామాలతో మాస్ మహారాజా అనిపించుకున్న రవితేజ ఇప్పుడు తన మార్కు సినిమాలకు పూర్తి భిన్నంగా ఉండే కథలని ఎంచుకుంటూ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఈ సంక్రాంతికి రవితేజ చేసిన మూవీ -భర్త మహాశయులకు విజ్ఞప్తి-. కిషోర్ తిరుమల డైరెక్ట్ చేశారు. దుల్కర్ ను చూసి అందరూ నేర్చుకోవాల్సిందే! అషికా రంగనాథ్, డింపుల్ హయాతీ హీరోయిన్‌లుగా నటించారు. ఇద్దరు భామల మధ్య నలిగే యువకుడిగా రవితేజ ఇందులో నటించాడు. పక్కా ఫ్యామిలీ కామెడీ డ్రామాగా రూపొందిన ఈ మూవీ జనవరి 13న విడుదలై ఫరవాలేదు అనిపించుకుంది. ఈ మూవీతో కొత్త అడుగు వేసిన రవితేజ మరో సారి సరికొత్త ప్రయోగానికి రెడీ అవుతున్నట్టుగా తెలుస్తోంది. ఈ మూవీ తరువాత రవితేజ కొత్త జోనర్‌ని ట్రై చేయబోతున్నాడట. ఇంత వరకు టచ్ చేయని హారర్ థ్రిల్లర్ జోనర్‌తో తన తదుపరి మూవీకి శ్రీకారం చుట్టబోతున్నాడని తెలిసింది. ూశ్రీంశీ =ముః - తెలంగాణలో రేట్ల పెంపు.. వేసవి చిత్రాల సంగతేంటి? ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు నేచురల్ స్టార్ నాని డైరెక్టర్ వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించబోతున్నాడు. ఇటీవలే మాస్ మహారాజా రవితేజకు స్క్రిప్ట్ వినిపించాడని, తనకు ఎంతగానో స్క్రిప్ట్ నచ్చడంతో రవితేజ ఈ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడని తెలిసింది. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలని టీమ్ అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని ఇన్ సైడ్ టాక్. వివేక్ ఆత్రేయ హీరో నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా యాక్షన్ డ్రామా -సరిపోదా శనివారం- మూవీని రూపొంది బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దృశ్యం 3: రాంబాబు రిటర్న్స్.. గెట్ రెడీ! 2024, ఆగస్టు 29న విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుని వరల్డ్ వైడ్‌గా రికార్డు స్థాయిలో రూ.100 కోట్లు రాబట్టింది. క్యారెక్టర్ డ్రివెన్ మూవీగా వివేక్ ఆత్రేయ రూపొందించిన ఈ సినిమా సూపర్ బ్లాక్ బస్టర్ కావడంతో తదుపరి మూవీ మరింత భారీగా ఉంటుందని అంతా భావించారు. కానీ టాలీవుడ్ స్టార్స్ ఎవరూ ఖాళీగా లేకపోవడంతో మరో ప్రాజెక్ట్ పట్టాలెక్కించడానికి వివేక్ ఆత్రేయకు ఇంత టైమ్ పట్టిందని, ఇప్పటికి రవితేజ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తనతో నెవర్ బిఫోర్ అనే తరహాలో హారర్ స్టోరీని తెరపైకి తీసుకురాబోతున్నాడని టాలీవుడ్ వర్గాలు అంటున్నాయి.

## సంక్రాంతి చిత్రాలు.. స్టోరీకి టైటిల్ కు సంబంధం లేదా?

ముఖ్యంగా ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన రెండు సినిమాలు మన శంకర వరప్రసాద్ గారు, నారీ నారీ నడుమ మురారి చిత్రాల కోసం ఇప్పుడు అంతా మాట్లాడుకుంటున్నారు.

సంక్రాంతి పండుగ సీజన్ అంటే సినీ ప్రేక్షకులకు ఎప్పుడూ ప్రత్యేకమైన ఉత్సాహమే. కుటుంబంతో కలిసి థియేటర్లకు వెళ్లి కొత్త సినిమాలు చూసే కల్చర్.. కొన్నాళ్లుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈసారి పొంగల్ కు విడుదలైన కొన్ని మూవీల కోసం ఇప్పుడు ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ముఖ్యంగా సినిమాల టైటిల్స్ కు, వాటి కథలకు మధ్య సరైన సంబంధం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన రెండు సినిమాలు మన శంకర వరప్రసాద్ గారు, నారీ నారీ నడుమ మురారి చిత్రాల కోసం ఇప్పుడు అంతా మాట్లాడుకుంటున్నారు. టైటిల్ చూసినప్పుడు ఒక అంచనాతో థియేటర్ కు వెళ్లామని, కానీ మూవీ పూర్తిగా చూసిన తర్వాత టైటిల్ కు కథకు పెద్దగా పొంతన లేదని అనేక మంది నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. దీంతో పలువురు రెస్పాండ్ అవుతూ కామెంట్లు పెడుతున్నారు. బాలీవుడ్ బైసెప్స్ క్రేజ్.. హృతిక్ రోషన్ ఇంట్రెస్టింగ్ పోస్ట్ వైరల్! మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమాను తీసుకుంటే.. ఆ పేరు కథలో చాలా తక్కువగా మాత్రమే వినిపిస్తుందనే విమర్శ ఉంది. సినిమాలో మంత్రిగారు హీరోను ఒకసారి ఆ పేరుతో పిలవడం తప్ప, మొత్తం కథకు ఆ నేమ్ తో ఎక్కడా లింక్ ఉండదు. టైటిల్ లో ఉన్న ఆ పేరు కథకు మెయిన్ బేస్ గా మారుతుందని ప్రేక్షకులు ఊహించారు. కానీ టైటిల్ కేవలం అట్రాక్ట్ చేయడం కోసమే పెట్టినట్టు అనిపిస్తోందని కొందరు చెబుతున్నారు. అదే విధంగా నారీ నారీ నడుమ మురారి సినిమా విషయంలో కూడా ఇలాంటి అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఆ టైటిల్ వినగానే చాలా మందికి బాలకృష్ణ పాత సినిమా గుర్తుకు వస్తుంది. అందులో హీరో ఇద్దరు హీరోయిన్ల మధ్య ఇరుక్కునే కథ ప్రధానంగా ఉంటుంది. కానీ తాజా మూవీలో అటువంటి పరిస్థితి అసలు లేదని నెటిజన్లు. అంటున్నారు. రెండో హీరోయిన్ కథలోకి ఎంట్రీ ఇచ్చే సమయానికి, మొదటి హీరోయిన్ మరొకరిని వివాహం చేసుకుంటుందని చెబుతున్నారు. దుల్కర్ ను చూసి అందరూ నేర్చుకోవాల్సిందే! దీంతో నడుమ మురారి అనే భావనకు అసలు అవకాశమే లేకుండా పోయిందని కామెంట్లు పెడుతున్నారు. టైటిల్ కు కథకు మధ్య సంబంధం కనిపించలేదని చెబుతున్నారు. సాధారణంగా సినిమా టైటిల్.. కథకు సంబంధించిన మెయిన్ ఎలిమెంట్ లేదా హీరో క్యారెక్టర్ ను బేస్ చేసుకుని ఉండాలని చాలా మంది భావిస్తారు. ఎందుకంటే టైటిల్ వినగానే కథపై అంచనా ఏర్పడుతుంది. కానీ తాజా సంక్రాంతి సినిమాల విషయంలో ఆ అంచనాలు నెరవేరలేదన్న భావన ఇప్పుడు వ్యక్తమవుతోంది. అయితే టైటిల్ కంటే కథ, యాక్టింగ్, ఎంటర్టైన్మెంట్ ముఖ్యమని మరికొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. టైటిల్ కు కథకు సంబంధం తక్కువగా ఉన్నా, సినిమా ప్రేక్షకులను ఫుల్ గా అలరించగలిగితే చాలు అని అంటున్నారు. అయినా, టైటిల్ కు కంటెంట్ కు మధ్య సరైన కనెక్షన్ ఉంటే సినిమాపై ఆసక్తి మరింత పెరుగుతుందన్నది చాలామంది అభిప్రాయం.






Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moos-apet, Hyderabad, pin code 500018.